# ఐక్యతతోనే సమస్యల పరిష్కారం




చీరాల : ప్రస్తుతం శాలివాహనులైన కుమ్మరులు అనేక సమస్యలు ఎదుర్కొం టున్నారని వీటి పరిష్కారానికి అందరు ఐక్యంగా పోరాడాలని కుమ్మర యువసేన రాష్ట్ర అధ్యక్షుడు గొల్లపల్లి లలిత్ ప్రజాపతి పిలుపునిచ్చారు. కుమ్మర యువసేన ఆత్మీయ సమావేశంశ్రీనివాస నగర్‌లోని వేంకటేశ్వర దేవస్థాన కల్యాణ మండపంలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన లలిత్‌ప్రజాపతి మాట్లాడుతూ రాష్ట్రంలో 25 లక్షల మంది కుమ్మర్లు ఉన్నా ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎంతో వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు కుమ్మ రుల సమస్యలపై చిన్నచూపు చూస్తున్నాయని.. ఈ విధానం పోవాలంటే సంఘటితంగా పోరాడా లన్నారు. ప్రధాన కార్యదర్శి పి.సుమన్ ప్రజాపతి మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన కులవృత్తి దారులకు రూ.3 వేలు పింఛను సదుపాయం కల్పించాలన్నారు. దేవాదాయశాఖ పరిధిలోకి వచ్చే పూజారులను క్రమబద్ధీకరించి శాశ్వత పూజారులుగా నియమిం చాలని కోరారు. శాలివాహన చక్రవర్తి విగ్రహాన్ని రాజధానిలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు పేరాలలోని కుమ్మరపాలెం నుంచి ద్విచక్రవాహనాలతో ప్రదర్శన చేపట్టారు. యర్రవరపు వెంకట్రావ్, యడవల్లి రామకృష్ణ, కె.చిరంజీవి, సీహెచ్ మస్తానరావు, శ్రీనివాసరావు, ఎం.వెంకటేశ్వర్లు, దుర్గారావు, ప్రతాప్, కిరణ్‌కుమార్, నాగేంద్ర, కౌన్సిలర్ అంజమ్మ, ప్రభాకరరావు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ ప్రాంతీయ వార్తలు

## నష్ట పరిహారం కేసుల్లో అలసత్వంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

ఒంగోలు : జిల్లాలో ఎస్సీ, ఎస్టీల నష్టపరిహారం కేసుల్లో అలసత్వంపై కలెక్టర్ వినయ్‌చంద్‌కు దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు ఫిర్యాదు చేశారు. కలెక్టర్‌ను క్యాంపు కార్యాలయంలో కలిసి వివిధ ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. నాలుగు నెలలుగా కేసులన్నీ పెండింగ్‌లో ఉన్నాయని, మార్టూరు కేసును రెండు నెలలైనా ఎస్పీ కార్యాలయానికి పంపలేదని, కొరిశపాడు కేసు 50 రోజులుగా పెండింగ్‌లో ఉందని వివరించారు. గిద్దలూరు, సింగరాయకొండ కేసు దస్త్రాలు కలెక్టరేట్‌లోనే మూలుగుతున్నాయన్నారు. డీఆర్వో ఉద్దేశపూర్వకంగానే ఎస్సీ ఎస్టీ కేసులను పరిష్కరించకుండా తాత్సారం చేస్తున్నారని ఆరోపించారు. దానికి కలెక్టర్ స్పందించి జేసీ నాగలక్ష్మిని సంబంధిత దస్త్రాలను స్వయంగా పరిశీలించి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండమూరి ప్రకాష్, జిల్లా అధ్యక్షుడు దారా అంజయ్య, దళిత ఐక్యవేదిక కన్వీనరు మేకల హరిబాబు, అంబే డ్కర్ వ్యవసాయ కార్మిక సంఘం నాయులు గోసాల హను మంతరావు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాలతో ప్రజలకు అవస్థలు

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పనబాక

నెల్లూరు : కేంద్ర ప్రభుత్వ అసంబద్ధ విధానాల వల్ల ప్రజలు కష్టాలు అనుభవిస్తున్నారు..రాష్ట్రంలో ఆర్థిక ప్రతిష్టంభన ఏర్పడిందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షలు పనబాక కృష్ణయ్య పేర్కొన్నారు. ఇందిరా కాంగ్రెస్‌భవన్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. సీనియర్ నేతలు చెంచలబాబు యాదవ్ ,చెవూరుదేవకుమార్‌రెడ్డిలతో కలిసి ఆయన మాట్లాడుతూ దేశంలోని పరిస్థితులపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గడిచిన మూడున్నర సంవత్సరాలకాలంలో మోదీ మాయ మాటలతో ప్రజలను ..దేశాన్ని నయవంచనకు గురిచేశారని ఆరోపించారు.పెద్దనోట్ల రద్దుతో పేదలను రోడ్డు పడేసి..జి.ఎస్.టి తో అన్ని వస్తువుల ధరలు పెరిగి ప్రజలపై ఆర్థిక భారం మోపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాల్లో కోతలు, వేతనాల స్తంభన తదితర నిర?యాలతో పేద బడుగు బలహీన వర్గాలే కాకుండా రైతులు కూలీలు, చిరు వ్యాపారస్తులు నరకం చూస్తున్నారని అన్నారు. ఈ పరిస్థితి వస్తుందని ముందే ఆర్.బి.ఐ.నివేదిక ఇచ్చినా పట్టించుకోని కేంద్రం ఏకపక్షంగా వ్యవహరిస్తోందని ఆయన అన్నారు. నల్లధనం పేరు చెప్పి ఎంత మొత్తం బయటకు తెచ్చారో తేల్చాలని నిలదీశారు.

ఈ నోట్ల రద్దు వెనుక లక్షలాది కోట్ల రూపాయలు బ్లాక్ మనీని వైట్‌గా మార్చుకున్నారని వివరించారు. ఈ విషయంలో కేంద్రం నేటికి సమాధానం చెప్పలేదని అన్నారు.ఈ సమావేశంలో పార్టీ నేతలు శివాచారి, దామర్ల శివప్రసాద్, శ్రీనివాసులు, మంజుల, మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు అనురాధరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే ఇంటింటికీ తెదేపా కార్యక్రమం

నంద్యాల : ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే ఇంటిం టికీ తెదేపా కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన నంద్యాల మండలంలోని బిల్లలాపురం గ్రామంలో ఇంటింటికీ తెదేపా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక నాయకులతో మాట్లాడుతూ... ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలని కోరారు. ఈ సందఠరేగా ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసు కున్నారు. ఎమ్మెల్యే వెంట మండల తెదేపా కన్వీనర్ గురునాథరెడ్డి, స్థానిక నేతలు చైతన్య కుమార్ రెడ్డి, విశ్వనాథరెడ్డి తదితరులు ఉన్నారు.



# రుణమాఫీపై విస్తృత అవగాహన కల్పించాలి

### టెలీ కాన్ఫరెన్సులో కలెక్టర్ వినయ్‌చంద్

ఒంగోలు : మూడో విడత రుణమాఫీ కార్యక్రమాన్ని ఈ నెల తొమ్మిదో తేదీ సీఎం చంద్రబాబునాయుడు ప్రారంభిస్తున్నందున, రైతులకు అవగాహన కలిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వినయ్‌చంద్ అధికారులను ఆదేశిం చారు. ఆయన తన క్యాంపు కార్యాలయం నుంచి అధికారులతో టెలీకాన్ఫరెన్స్ జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దర్శిలో మంత్రి శిద్దా రాఘవరావు ఈ కార్యక్రమం ప్రారంభిస్తారన్నారు. అన్ని కేంద్రాల్లో విస్తృత ప్రచారం చేయాలన్నారు. ప్రజాప్రతినిధులనూ భాగస్వాములను చేయా లన్నారు. జిల్లాలో జరిగే కార్యక్రమానికి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పి.నారాయణ హాజరు కానున్నట్లు తెలిపారు. టెలీ కాన్ఫరెన్సులో జేసీ నాగలక్ష్మి పాల్గొన్నారు.

# రాజధాని నిర్వహణను ఛాలెంజ్‌గా తీసుకోవాలి

### విశ్రాంత ఐఏఎస్ ఐవైఆర్ కృష్ణారావు




నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం అమరావతి నిర్మాణాన్నే కాదు నిర్వహణను ఛాలెంజ్‌గా తీసు కోవాలని విశ్రాంత ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, ఐవైఆర్ కృష్ణారావు పేర్కొన్నారు. గ్రీన్ సొలిడర్సు ఆధ్వర్యంలో మినీబైపాస్‌రోడ్డులోని పర మేశ్వరి కల్యాణమండపంలో జరిగిన కార్య క్రమంలో ఆయన అమరావతి అనే అంశంపై జరిగిన సదస్సులో మాట్లాడారు. రాజధాని నిర్మాణాన్ని అమరావతి ప్రాంతంలో చేపట్ట డానికి ఉన్న ప్రత్యేక కారణాలు ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు. ఏ విధంగా చూసిన ప్రతికూలమైన పరిస్థితుల్లో రాజధాని నిర్మాణాన్ని చేయటం సరికాదన్నారు. పంటలు పండే మాగాణి భూములను నిరుప యోగంగా మార్చటం అవివేకమన్నారు. రాజధాని నిర్మాణ నేపథ్యంలో పర్యా వరణానికి జరుగుతున్న హానిని అడ్డుకునేందుకు నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్‌లో కేసు ఉందన్నారు. దీనిపై త్వరలో తీర్పు వెలువడే అవకాశం ఉందన్నారు. పండలనేని శ్రీమన్నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అంబటి కమలాకర్ నదీజలాల సంరక్షణ ఆవశ్యకతపై మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్‌రావు, చంద్ర మోహన్ ముత్యాల, మన్నేపల్లి నాగేశ్వరరావు, గాదె నాగేంద్రరావు, దాడి సూర్యతేజ, మెతుకు రాజేశ్వరి పాల్గొన్నారు. ఈ సందఠరేగా ఈషా ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో నదుల సంరక్షణకు జరుగుతున్న ఉద్యమ లఘు చిత్రం ప్రదర్శన జరిగింది.

# మూడు విడతలుగా సీడ్ హబ్ అభివృద్ధి



జూపాడుబంగ్లా : తంగడంచలో ఏర్పాటు చేయనున్న మెగా సీడ్ హబ్‌ను మూడు విడతలుగా అభివృద్ధి చేస్తున్నట్లు వ్యవసాయశాఖ కమిషనర్ హరిజవహర్‌లాల్, కలెక్టర్ సత్య నారాయణ తెలిపారు. ఇది ఆరేళ్లలో పూర్తి స్థాయిలో అంతర్జాతీయంగా గుర్తింపు వచ్చేలా అభివృద్ధి చెందుతుందన్నారు. సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు తంగడంచలో సీడ్‌హబ్‌ను శంకుస్థాపన చేస్తున్న సందఠరేగా ఆదివారం వారు ఏర్పాట్లను పరిశీలించారు. పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి విడతగా విత్తనాల ప్రాసెసింగ్ భవనాలు, పరిశోధన, శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తారని చెప్పారు. రెండో విడత ప్రజలు, రైతులతో అవగాహన, విశ్వ విద్యాలయ పరిధిలో వ్యవసాయ విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. మూడో విడతలో ఆచార్య రంగా విశ్వ విద్యాలయం, అమెరికా ఐయోవా సహాయంతో సాంకేతికత, శాస్త్రీయ పద్దతులను పాటించి విత్తన పరిశోధన జరుగుతుందన్నారు. ముందుగా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కరా?టక, తెలంగాణా లకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేస్తామన్నారు. ఫలితంగా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేస్తున్న సభలో ముఖ్యమంత్రి మూడో విడతగా రుణమాఫీగా రూ. 3600కోట్లు చెక్కును తంగడంచ గ్రామంలోనే విడుదల చేస్తారన్నారు. దీనిద్వారా లక్షలాది మంది రైతులకు లబ్ధి కల్గుతుం దన్నారు. జేడీఏ ఉమామహేశ్వరమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు లేక వలసలు

### వైకాపా జిల్లా అధ్యక్షుడు కాకాణి




నెల్లూరు : ఉపాధిహామీ పథకంలో పేదలకు పనిదినాలు కల్పించకుండా తెదేపా నాయకులు అందులో కూడా దోపిడీకి పాల్పడుతున్నారని వైకాపా జిల్లా అధ్యక్షడు, సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆరోపించారు. నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంపై ప్రభుత్వం సరియైన సమాధానం ఇవ్వడంలేదన్నారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించి కేంద్రానికి సమగ్రమైన వివరణ ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. పథకం నిధులు దారిమళ్లించడం, దుర్వినియోగం గుర్తించిన కేంద్ర ప్రభుత్వం నిబంధనలు కఠినతరం చేసి ప్రస్తుతం నిధులు నిలిపివేసిందన్నారు. దీనిపై వైకాపా అడ్డుపడుతోందని తెదేపా కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం చేయడం దారుణమని కాకాణి వివరించారు. 13వేల గ్రామాలు ఉన్న మన రాష్ట్రంలో 900 గ్రామాల్లో శాంపిల్ సర్వే నిర్వహించి రూ.146 కోట్ల అవినీతి జరిగిందని కాగ్ నివేదిక ఇస్తే దానిపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికార పార్టీ నాయకులపై ఉందాలేదా..అని ఆయన ప్రశ్నించారు. ఉపాధి హామీ పథకంలో పేదలకు 100 రోజులు పనిదినాలు కల్పించకపోవడంతో రాష్ట్రంలో వలసలు భారీగా పెరిగాయని వెల్లడించారు.

# ముగిసిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు

కర్నూలు : కర్నూలులోని జిల్లా ప్రాధికారిక సంస్థ మైదానంలో అండర్-19 రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ వాలీబాల్ పోటీలు సోమవారంతో ముగిశాయి. 11 జిల్లాలు తలపడిన బాలుర విభాగంలో గుంటూరుజిల్లా జట్టు ప్రకాశంపై 21-18 స్కోరు తేడాతో విజయం సాధించింది. బాలికల విభాగంలో ప్రకాశం జట్టు విశాఖపై 21-16 స్కోరు తేడాతో విజయం సాధించి టైటిల్ సొంతం చేసుకుంది. అనంతరం మొదటి మూడు స్థానాలు సాధించిన విజేత జట్లకు టైటిల్ ట్రోఫీలతో పాటు వ్యక్తిగత ట్రోఫీలను నగర పాలకసంస్థ కమిషనర్ హరినాథరెడ్డి, ఆర్ఐవో పరమేశ్వరరెడ్డి, స్కూల్ గేమ్స్ కార్యదర్శి చలపతి, ప్రభుత్వ జూనియర్ కళాశాలల వ్యాయామ, అధ్యాపక సంఘం కార్యదర్శి హర్ష వర్ధన్‌లు అందజేశారు.

# తెదేపా విజయోత్సవ ర్యాలీ

కర్నూలు బీ.క్యాంపు: రైతులకిచ్చిన హామీల ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.24వేల కోట్లు రుణమాఫీ చేసి రైతు ప్రభుత్వంగా ప్రకటించారంటూ తెదేపా నాయ కుడు బంగి అనంతయ్య అన్నారు. ఈ సంద ర్భంగా ఆయన నేత ృత్వంలో తెదేపా జెండాలు చేతబట్టి కలెక్టరేట్ వద్ద విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతుల కష్టాలను గుర్తించిన ప్రభుత్వం రుణమాఫీ చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. రుణమాఫీ చేసి, రైతులకు ఏమీ చేయడం లేదని ప్రచారం చేస్తున్న ప్రతి పక్షాల నోళ్లు మూయించారని పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు.

# పంచాయతీ కార్యదర్శులపై పనిభారం తగదు

ఒంగోలు : పంచాయతీ కార్యదర్శులపై పని ఒత్తిడి తగ్గించాలని పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.వి.డి.ప్రసాద్ డిమాండ్ చేశారు. ఒంగోలులోని పాత జడ్పీ కార్యాలయం సమావేశ మంది రంలో జిల్లా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగుల సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లోని అన్ని శాఖల పనులను పంచాయతీ కార్యదర్శులపై మోపడం తగదన్నారు. ఖాళీగా ఉన్న ఈవోఆర్డీ పోస్టుల్లో పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించాలని, మేజర్ పంచాయతీల్లో ఉన్న ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గ్రేడ్-4 విభా గంలో పనిచేస్తున్న కార్యదర్శులకు బేసిక్ పెంచడంతోపాటు, తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ, జిల్లా నాయకులు కె.శ్రీనివాసరావు, శ్రీధర్, హరిబాబు, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీపీవో ఎన్ఎస్ఎస్‌వీ ప్రసాద్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఏపీ గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగుల సంఘం జిల్లా కార్యవర్గాన్ని ఏకగీవ్రంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా (కొత్తపట్నం) తోపాటు, మొత్తం 28 మంది ప్రతినిధులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.


**ఉత్తరరైల్వే**

**సవరణ**

విషయం: క్రింద పేర్కొన్న టెండర్ల వివరాల ప్రకారం ఎల్ఇడి ఆధారిత, ఫిట్టింగులు, ఫిక్చర్ల కల్పన. క్ర.సం. 20 నుంచి 22 వద్ద 2017-201 శాఖా టెండరు ప్రకటన నెం. 44 ప్రచురిత టెండరు ప్రకటనకై సవరణ. సవరించిన అర్హతలు మరియు వివరణాలతో సవరించిన నిబంధనలు చదవండి.

| క్ర.౦ | ఇ.ఎ.టి.నెం. | తెరుచు తేది | వివరణలో సవరించిన అర్హతలతో మారిన/సవరించిన టెండరు నిబంధనలు |
|---|---|---|---|
| 01 | 12161834ఎ | 18.10.2017 | క్రింది వాటిని చదువుకోండి. 1. సెప్టెంబరు యొక్క 1.8తో ఎలక్ట్రానిక్ టెండర్లకై టెండరుదార్లకు సూచనలు 2. బిడ్డర్లు ద్వారా డౌన్‌లోడ్ చేయబడిన టెండరు డాక్యుమెంట్ల విలువ విత్‌డ్రా చేయబడెను. 3. అర్హత ప్రక్రియలో సవరణ 4. సాంకేతిక వివరణలో సవరణ 5. పర్ఫార్మెన్స్ బ్యాంకు గ్యారంటీ క్లాజు చేర్పు |
| 02 | 12174567ఎ | 18.10.2017 | |
| 03 | 12171217ఎ | 18.10.2017 | |

ఆసక్తికరమైన పార్టీల వారు దయచేసి వివరాల కొరకు అదే వెబ్‌సైట్: www.ireps.gov.in లో అప్‌లోడ్ చేయబడింది. చూసుకోగలరు. **3056/17**

వినియోగదారులకు చిరునవ్వుతో సేవలు

**ఉత్తరరైల్వే**

టెండరు నోటీసు నెం. 49/2017-2018 తేది: 06.10.2017

**ఇ-ప్రొక్యూర్‌మెంట్ పద్ధతి ద్వారా టెండర్‌ల ఆహ్వానం**

కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్, ఉత్తర రైల్వే న్యూఢిల్లీ-110001 వారు ఇ-ప్రొక్యూర్‌మెంట్ విధానంపై భారతరాష్ట్రపతి తరపున దిగువ ఐటమ్‌ల సరఫరా కొరకు టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

| క్ర.సం. | టెండరు నెం. | వివరణ | పరిమాణం | ధరావత్తు సొమ్ము రూ.ల్లో | టెండరు డాక్యుమెంట్ల ఖరీదురూ.లో | గడువు తేది |
|---|---|---|---|---|---|---|
| 01 | 07175025 | డ్రాయింగ్ నెం. సిఎ05100 ప్రకారం ఎయిర్ స్ప్రింగు అసెంబ్లీ | 30 నెం.లు | 64100/- | 01 | 02.11.17 |
| 02 | 07172250 | బోగీ చివర పుల్ రాడ్ డ్రాయింగ్ నెం ఎస్‌కె-69597 | 1822 నెం.లు | 00/- | 00 | 06.11.17 |
| 03 | 07172931ఎ | ఫ్లాప్ డోర్ అరేంజ్‌మెంట్ (పూర్తి) | 400 నెం.లు | 104600/- | 00 | 06.11.17 |
| 04 | 07160425 | బాడీసపోర్ట్ సైజు: 210×189×55 మి.మీ కొరకు అడ్జస్టింగ్ షీమ్ | 22011 నెం.లు | 46000/- | 00 | 06.11.17 |
| 05 | 04170025 | సర్వో ల్యాబ్ 100/సర్వో సిస్టం-68 | 117241 లీటర్లు | 163300/- | 00 | 07.11.17 |
| 06 | 05174983ఎ | 1. బిహెచ్ఇఎల్ కొరకు సిలిండ్రికల్ రోలర్ బేరింగు 2. మోటారు టైపు 5002 ఎజెడ్ (సిఇ-సైడు) | 81 నెం.లు 50 నెం.లు | 61300/- | 00 | 07.11.17 |
| 07 | 18175562 | థర్మల్ పేపరుపై ప్రిప్రింటెడ్ యుటిఎస్ టిక్కెటు రోల్ అన్ | 203205 రోల్ | 281400/- | 00 | 08.11.17 |
| 08 | 18175503 | యుటిఎస్- థర్మల్ ప్రింటర్ | 1100 నెం.లు | 500000/- | 00 | 08.11.17 |
| 09 | 07152404 | వెంట్‌తో కట్ ఆఫ్ యాంగిల్ కాక్ (పూర్తి) | 6022 నెం.లు | 55800/- | 500/- | 09.11.17 |

**గమనిక** : పూర్తి వివరాలను ఐఆర్ఇపిఎస్ సైట్ **www.ireps.gov.in** లో డౌన్ లోడ్ చేసుకొనవచ్చును. ఇ-టెండర్ల పద్ధతి ద్వారా టెండర్లో పాల్గొనదలచిన సంస్థలు తమను పై వెబ్‌సైట్ నందు ఎలంక్ట్రానికలీ నమోదు చేసుకొన వలెను. ఇందు కొరకు వారు భారతప్రభుత్వ ఐటి చట్టం 2000 ప్రకారం ఆమోదిత సర్టిఫైయింగ్ సంస్థలనుండి క్లాస్ III డిజిటల్ సర్టిపికెట్ (ఒక వేళ ఇప్పటివరకు పొందని ఎడల) పొందవలెను. ఇ-టెండరు పద్ధతిలో మ్యాన్యువల్ ఆఫర్లను ఆమోదించబడవు. **3049/17**

వినియోగదారులకు చిరునవ్వుతో సేవలు

# న్యూక్లియర్ కార్డియోలాజికల్ సదస్సు విజయవంతం




తిరుపతి : శ్రీ వేంకటేశ్వర వైద్యవిజ్ఞాన సంస్థ(స్విమ్స్) న్యూక్లియర్ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన 11వ ద్వైవార్షిక న్యూక్లియర్ కార్డియోలాజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా సమావేశం విజయవంతంగా ముగిసినట్లు సంచాలకులు డాక్టర్ టి.ఎస్.రవి కుమార్ తెలిపారు. నగరంలోని ఓ ప్రైవేటు హోటల్‌లో నిర్వహించిన చివరి రోజు ఆదివారం నాటి సదస్సులో దేశం నుంచే కాకుండా విదేశాల నుంచి నిపుణులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు న్యూక్లియర్, కార్డియాలజీ రంగంలో చోటుచేసుకున్న ఆధునిక వైద్య విజ్ఞానాన్ని శాస్త్రీయంగా వివరించారు. అనంతరం సదస్సులో పాల్గొన్న ప్రముఖులకు సొసైటీ అధ్యక్షులు డాక్టర్ బి.ఆర్.మిట్టల్ చేతుల మీదుగా శ్రీవారి జ్ఞాపికలను అందించారు.

కార్యక్రమంలో స్విమ్స్ న్యూక్లియర్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ టి.సి.కళావత్, డాక్టర్ రాజ్‌నిష్ శర్మ, వైద్యులు, పీజీ విద్యార్థులు, న్యూక్లియర్ మెడిసిన్ నిపుణులు, కార్డియాలజిస్టులు, సర్జన్‌లు తది తరులు పాల్గొన్నారు.

# అంతరిక్ష పరిశోధనల్లో మనమే మిన్న




## షార్ ప్రాజెక్టు డైరెక్టర్ కుంభకర్ణన్

ఒంగోలు : అంతరిక్ష పరిశోధనల్లో భారతదేశం ఎల్లప్పుడూ ఉన్నత స్థానంలోనే ఉంటుందని సతీష్ ధావన్ అంతరిక్ష పరిశోధన కేంద్రం(షార్) ప్రాజెక్టు డైరెక్టర్ వి.కుంభకర్ణన్ అన్నారు. ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల్లో భాగంగా క్విస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఇస్రో-షార్ సౌజన్యంతో రెండు రోజులపాటు నిర్వహించనున్న స్పేస్ వీక్-17 ప్రదర్శనలో కుంభకర్ణన్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అత్యున్నత ప్రమాణాలు, సాంకేతిక పరిజ్ఞానంతో ఇప్పటి వరకూ 104 ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపినట్లు ఆయన వెల్లడించారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ వంటి వాటిల్లో ప్రపంచ దేశాలకు మనం దీటుగా నిలుస్తున్నామని అన్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకూ అయిదు రాష్ట్రాల్లోని 22 కేంద్రాల్లో ఇస్రో ఆధ్వర్యంలో ప్రదర్శనలు నిర్వహించి.. అవగాహన కల్పించామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఇంజినీరింగ్ ఏ బ్రాంచిలో పూర్తి చేసినా.. ఇస్రోలో ఉద్యోగాలు పొందవచ్చని, ఐఐటీ విద్యార్థులకు మాత్రమే ప్రాధాన్యం ఉంటుందనేది నిజం కాదని వివరించారు. ఇస్రో సెంట్రల్ రిక్రూట్‌మెంట్ బోర్డు (ఐసీఆర్‌బీ) ద్వారా మాత్రమే నియామకాలు జరుగుతాయని స్పష్టం చేశారు.

### మన సత్తాకు నిదర్శనం పోఖ్రాన్ అణు పరీక్షలు

వాజ్‌పేయి ప్రధానిగా ఉన్న సమయంలో నిర్వహించిన పోఖ్రాన్ అణు పరీక్షలకు అమెరికా అభ్యంతరం చెప్పిందని, అబ్దుల్ కలాంలాంటి ప్రతిభావంతుల సూచనలతో అమెరికా ఉపగ్రహాలు ట్రాక్ చేయని సమయాన్ని ముందుగానే గుర్తించి, ఆ సమయంలో అణు పరీక్షలు నిర్వహించారన్నారు. అణు పరీక్షలు పూర్తయిన మూడు గంటల తర్వాత భారత ప్రధాని విషయాన్ని ప్రపంచ దేశాలకు తెలిపారన్నారు. ఈ పరీక్షలతో మన సత్తా ఏమిటో ప్రపంచ దేశాలకు తెలిసివచ్చిందని కుంభకర్ణన్ వివరించారు.

## 11న చలో కాకినాడను
# విజయవంతం చేయాలి

పట్నంబజారు : ఆర్యవైశ్యులు సమాజాభివృద్ధికి ముందంజలో ఉంటారని విశ్వధర్మ పరిరక్షణ వేదిక అధ్యక్షుడు శివస్వామి అన్నారు. కొత్తపేట గుంటగ్రౌండ్స్ సమీపంలోని ఫ్యాన్సీ అసోసియేషన్ హాల్‌లో ఆదివారం సాయంత్రం హిందూ ధర్మ రక్షా సమితి, ఏపీ ఆర్యవైశ్య మహాసభ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఛాంబర్ అధ్యక్షుడు ఆతుకూరి ఆంజనేయులు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన శివస్వామి మాట్లాడుతూ ఆర్యవైశ్యుల్ని కించపరిచే విధంగా పుస్తకాన్ని రాసిన ప్రొఫెసర్ కంచె ఐలయ్యపై ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పూర్వం ఆర్యవైశ్యులు గోమతాలను స్థాపించి సేవలు అందించేవారని క్రమేణా కోమటోళ్లు పదం వాడుకలోకి వచ్చిందన్నారు.

ఈ విషయం కూడా తెలియ కుండా ఐలయ్య పుస్తకం రాశారన్నారు. ఆయన వెనుక కొన్ని రాజకీయశక్తులు, విదేశీ వ్యక్తులు బాసటగా నిలిచి ఈ పుస్తకాన్ని రాయించారని ఆరోపించారు. ఈనెల 11వ తేదీన చేపట్టనున్న చలో కాకినాడ కార్యక్రమాన్ని ఆర్యవైశ్యులంతా విజయవంతం చేయలన్నారు. 11వ తేదీ ఉదయం 10 గంటలకు కాకినాడలోని బాలాజీ చెరువు సెంటర్ నుంచి ఆర్యవైశ్యులంతా కలిసి వూరేగింపుగా బయలుదేరి కలెక్టరేట్‌ను ముట్టడించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అన్నదానాలు, సేవా కార్యక్రమాలు చేయటంలో ఆర్యవైశ్యులు ఎనలేని కీర్తిని సంపాదించుకున్నారని తెలుగుదేశం పార్టీ తూర్పు నియోజక వర్గ ఇన్‌ఛార్జి మద్దాళిగిరి అన్నారు. మీడియా కంచె ఐలయ్యకు సహకరించవద్దని కోరారు.

ఛాంబర్ అధ్యక్షుడు ఆతుకూరి ఆంజనేయులు మాట్లాడుతూ నీతిగా వ్యాపారాలు చేసుకొనే ఆర్యవైశ్యులపై పుస్తకాలు రాసుకొని జీవించే ఐలయ్యను పోలీసులు తక్షణం అరెస్టు చేయాలన్నారు. ఆర్యవైశ్యులంతా సమష్టిగా ఉండి పోరాటాన్ని ఉద్ధృతం చేయాలన్నారు. మున్నలూరి గౌరీ శంకర్, కోట వెంకటేశ్వర్లు, కొత్తూరి వెంకట్, గర్రె శ్రీరాములు, కండె కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి మృతితో అలుముకున్న విషాదం

కృష్ణలంక : తమ కళ్లెదుటే నిత్యం చలాకీగా తిరగాడుతుండే చిన్నారి శివచరణ్ కిడ్నాప్‌కు గురై దారుణంగా హత్యకు గురైన సంఘటనతో రాణిగారితోటలో విషాదం నెలకొంది. పోస్టుమార్టం అనంతరం బాలుడి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించడంతో ఇంటికి తీసుకొచ్చారు. స్థానికులు పెద్దసంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. విగతజీవిగా ఉన్న చిన్నారిని చూసి కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. స్థానిక మహిళలు కన్నీరుమున్నీరయ్యారు. బాలుడి అంతిమయాత్రలో ఈ ప్రాంత ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, తెదేపా నాయకుడు దేవినేని అవినా , మాజీ ఎమ్మెల్యే నాసర్‌వలి తదితరులతో పాటు పలు డివిజన్ల కార్పొరేటర్లు.. బాలుడికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ దారుణాన్ని సమాజంలోని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. కలెక్టర్‌తో మాట్లాడి బాలుడి కుటుంబానికి సాయమందేలా చూస్తానన్నారు.

బాలుడి హత్య కేసులో నిందితుడైన షేక్ మస్తాన్ అలియాస్ బిల్లా ఏళ్లుగా రాణిగారితోటలోని తమ్మిన పోతురాజు వీధిలో నివసిస్తూ ఐస్‌లను విక్రయించేవాడు. పిల్లలందరితో చనువుతో ఉండేవాడని, ఐస్‌లను కొనుగోలు చేసిన పిల్లలు డబ్బులిచ్చినా..ఇవ్వకున్నా అప్పు ప్రాతిపదికన అందిస్తూ పిల్లల తల్లిదండ్రులు ఇచ్చినప్పుడే డబ్బులు తీసుకునేవాడని స్థానికులు పేర్కొన్నారు.

పిల్లలతో బాబాయ్‌గా పిలిపించుకునే వ్యక్తి ఇంత దారుణానికి ఒడిగట్టాడంటే తాము నమ్మలేకపోతున్నామన్నారు. డబ్బు కోసమే అయితే ఆటో డ్రైవర్‌గా వ్యవహరించే కనకారావు కుమారుడినే కిడ్నాప్‌కు ఎంచుకోవడం కూడా అనుమానాలకు తావిచ్చే విధంగా ఉందని స్థానికులు చెబుతున్నారు.

# నగర సమగ్రాభివృద్ధికి జీఐఎస్ సర్వే

## పురపాలక శాఖ ఏడీ వెంకటేశ్వర్లు



ఒంగోలు : ఒంగోలు నగర సమగ్రాభివృద్ధికి జియోగ్రాఫికల్ ఇన్‌ఫర్‌మేషన్ సిస్టం(జీఐఎస్) సర్వే చేపడుతున్నట్లు పురపాలకశాఖ అదనపు సంచాలకులు కరణం వెంకటేశ్వర్లు తెలిపారు. దీనిపై ఆయన ఒంగోలు నగరపాలక సంస్థలోని కమిషనర్ ఛాంబర్‌లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని అన్ని పురపాలక సంఘాల కమిషనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అన్ని పురపాలక, నగరపాలక సంస్థల్లో ఈ సర్వే జరుగుతుందన్నారు. ఇప్పటికే జగ్గయ్యపేటలో ఈ సర్వేను ప్రయోగాత్మకంగా చేపట్టారని, డిసెంబరులోగా రాష్ట్రమంతటా సర్వే చేపట్టడానికి ఏర్పాట్లు చేశారన్నారు. ముందుగా లొకాలిటీ మ్యాప్, తర్వాత బేస్ మ్యాప్ తయారు చేస్తారన్నారు. దీనికోసం ప్రత్యేక ఏజెన్సీని నియమించినట్లు పేర్కొన్నారు. ప్రపంచ బ్యాంకు నిధులతో ఈ ప్రాజెక్టు అమలు జరుగుతుందన్నారు. నగరాభివృద్ధి కార్యక్రమాలను సైతం ఈ సర్వే ఆధారంగానే చేపడతారని ఏడీ స్పష్టం చేశారు. నగరంలో కాలువలు, రోడ్లు ఎత్తుపల్లాలు, కట్టడాల తీరు అన్ని కూడా ఈ శాటిలైట్ సర్వే ద్వారా కంప్యూటర్‌లో నిక్షిప్తం చేస్తారన్నారు. భౌగోళిక పరిస్థితిని బట్టి భవిష్యత్తులో రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం జరుగుతుందన్నారు. నగరంలో వాహనదారులు ఈశాటిలైట్ మ్యాప్‌ను బట్టి లొకాలిటీని కనుగొనవచ్చన్నారు.

వ్యక్తులకు ఆధార్ సంఖ్యలు ఇచ్చినట్లే, ఇకపై ఇళ్లు, స్థలాలకు భూదార్ నంబర్లు ఇవ్వనున్నట్లు ఏడీ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పురపాలకశాఖ, పంచాయతీరాజ్, రెవెన్యూ, అటవీ, రిజిస్ట్రేషన్ శాఖల సహకారంతో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. సమావేశంలో కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, ఎంఈ సుందరరామిరెడ్డి, సహాయ కమిషనర్ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఎంఎస్ జిల్లా అధ్యక్షుడిగా రత్నకుమార్

## నగరంలో ఘనంగా జిల్లా మహాసభలు




తిరుపతి : భారతీయ మజ్దూర్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా లేబూరు రత్నకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాలు ప్రకటించారు. నగరంలో నిర్వహించిన బీఎంఎస్ జిల్లా మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన బీఎంఎస్ నూతనంగా కార్యవర్గాన్ని అభినందించారు. జిల్లా నూతన ఉపాధ్యక్షులుగా తితిదే మల్లం మోహన్‌రెడ్డి, సి.కార్తీక్, టి.అనూష, కార్యదర్శిగా సి.దేవకికిషోర్, కె.మాధురి, కార్యనిర్వాహక కార్యదర్శిగా కె.సుబ్బారావు, కార్యాలయ కార్యదర్శిగా టి.ఆర్.శ్రీనివాసులు, కోశాధికారిగా ఆర్.మునిచంద్ర ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. కార్మికుల సమస్యల పరిష్కారంలో నూతన కార్యవర్గం ముందుండాలని సూచించారు. నీతి అయోగ్ సిఫార్సులకు వ్యతిరేకంగా వచ్చేనెల 17న దిల్లీలో చేపట్టే ధర్నాలో కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు తిరుమల బైపాస్‌రోడ్డులో బీఎంఎస్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం నూతన అధ్యక్షులు ఎల్.రత్నకుమార్ మాట్లాడుతూ.. జిల్లాలో బీఎంఎస్‌లో పెద్దసంఖ్యలో కార్మికుల నమోదు కృషిచేస్తామన్నారు. జిల్లాలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. జిల్లా నూతన కార్యవర్గానికి కేంద్ర స్థాయిలో గుర్తింపును సాధిస్తామన్నారు. సమావేశంలో బీఎంఎస్‌కి చెందిన ఆర్.రమణయ్య, టి.రాము, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

## మంత్రి శిద్దా రాఘవరావు



ఒంగోలు : అభివృద్ధి, సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావు అన్నారు. ఆదివారం ఒంగోలు నగరంలో రూ.50 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంత్రి ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌తో కలిసి శంకుస్థాపనలు, భూమిపూజ చేశారు. అనంతరం నిర్వహించిన సభకు దామచర్ల అధ్యక్షత వహించగా- మంత్రి మాట్లాడారు. రహదారులు అభివృద్ధికి సూచికలు అన్నారు. అభివృద్ధి పనులతో ఒంగోలు రూపురేఖలు మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలకు అభివృద్ధి, సంక్షేమాన్ని దరిచేర్చాలన్న ధ్యేయంతో పని చేస్తున్నారని అన్నారు. జిల్లాలో అనంతపురం- అమరావతి ఎక్స్‌ప్రెస్ రహదారి రాబోతోందన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రాకపోకలకు అనువుగా ఉండాలన్న ఉద్దేశంతోనే నగరాభివృద్ధిలో భాగంగా రహదారుల నిర్మాణానికి రూ.కోట్లు వెచ్చించారని, ఒక్క రోజే రూ. 50 కోట్ల విలువైన పనులకు శ్రీకారం చుట్టడమే ఇందుకు నిదర్శనమన్నారు. అర్హులైన పేదలకు రేషన్‌కార్డులు, ఎన్టీఆర్ గృహాలు, పింఛన్లు మంజూరు చేస్తున్నామని, ఆ క్రమంలోనే నగరానికి ఎనిమిది వేల గృహాలను మంజూరు చేశామన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ ఒంగోలులో బహుముఖంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. రానున్న రెండేళ్లలో అన్ని గ్రామాల్లో లింకురోడ్లు నిర్మిస్తామన్నారు. ఇప్పటికే ఒంగోలు, కొత్తపట్నం మండలాల్లోని పలు గ్రామాల్లో లింకురోడ్లకు నిధులు మంజూరు చేయించామన్నారు. రహదారుల విస్తరణ వల్ల రాకపోకల్లో వేగం పెరిగి ఆదాయ మార్గాలు వృద్ధి చెందుతాయన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్, డీసీసీబీ మాజీ అధ్యక్షుడు ప్రభాకర్‌రావు, ఏఎంసీ ఛైర్మన్ సింగరాజు రాంబాబు, ఆర్అండ్‌బీ ఎస్‌ఈ నరసింహులు, ఒంగోలు ఆర్డీవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో భాగంగా తొలుత ఒంగోలు - నంద్యాల మార్గంలో ఫ్లైఓవర్ నుంచి ఎస్ఎస్ఎన్ ఇంజినీరింగ్ కళాశాల వరకూ రూ.20కోట్లతో చేపట్టనున్న కర్నూలు రోడ్డు విస్తరణ పనులకు మంత్రి శిద్దా, ఎమ్మెల్యే దామచర్ల శంకుస్థాపన చేశారు. కోర్‌నెట్ నిధులతో నాలుగు వరసలుగా ఈ రోడ్డును విస్తరించనున్నారు. ఒంగోలు - కొత్తపట్నం రహదారిలో రైల్వే వంతెన నుంచి పల్లెపాలెం వరకూ రూ.20 కోట్ల సీఆర్ఎఫ్ నిధులతో నిర్మించనున్న నాలుగు వరసల రహదారి విస్తరణ పనులకు, చెన్నై- కోల్‌కతా రహదారిలో ఒంగోలు నగరం పోతురాజు కాలువపై నాలుగు వరుసల వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ పనులకు రూ.4.5 కోట్ల నిధులు మంజూరయ్యాయి. కార్యక్రమంలో పలువురు అధికారులు, సంతనూతలపాడు నియోజకవర్గ తెదేపా నాయకుడు బీఎన్ విజయకుమార్, ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సింగరాజు రాంబాబు, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు కరీముల్లా, శిరిగిరి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## బంతితో విజృంభించిన వంశీకృష్ణ
# ఎట్టకేలకు ఆధిక్యం సాధించిన విజయనగరం



కడప : అండర్-14 అంతర్ జిల్లాల క్రికెట టోర్నమెంట్‌లో భాగంగా వైఎస్ఆర్ఆర్-ఏసీఏ స్టేడియంలో పశ్చిమగోదావరి, విజయనగరం జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్ ప్రారంభించిన ప.గో.జట్టు 73 పరుగులకే కుప్పకూలింది. మొట్టమొదటి సారిగా విజయనగరం జట్టు బౌలింగ్‌లో రెచ్చిపోయి ఒక జట్టుపై పూర్తి ఆధిపత్యంతో తక్కువ స్కోరుకే కట్టడి చేసింది. మొదటి ఇన్నింగ్స్‌లో ఇప్పటికే 64 పరుగుల ఆధిక్యం సాధించిన విజయనగరం జట్టు.. ప.గో.జట్టును రెండో ఇన్నింగ్స్‌లో కూడా తక్కువ పరుగులకే ఆలౌట్ చేస్తే విజయనగరానికి విజయంపై పట్టు దక్కుతుంది. లేదా డ్రా అయితే ఇన్నింగ్స్ ఆధిక్యంలో ఉటుంది కాబట్టి మూడు పాయింట్లు లభిస్తాయి. అంతకు ముందు ప.గో.జట్టు బ్యాటింగ్‌లో బాలాజీ ఒక్కడే (34, 54 బంతుల్లో, 5 ఫోర్లు) పర్వాలేదనిపించాడు. విజయనగరం జట్టు బౌలర్లలో వంశీకృష్ణ 11 పరుగులు మాత్రమే ఇచ్చి 8 వికెట్లతో రెచ్చిపోతే, నాగరాజు 28 పరుగులు ఇచ్చి 2 వికెట్లతో తీశాడు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన విజయనగరం జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 8 వికెట్లు కోల్పోయి 137 పరుగులు చేసింది. బ్యాటింగ్‌లో యువరాజు అర్ధసెంచరీని (48, 127 బంతుల్లో, 8 ఫోర్లు) మిస్ చేసుకుంటే, నాగరాజు 31 పరుగులతో (30 బంతుల్లో, 7 ఫోర్లు) ఫర్వాలేదనిపించాడు. ప.గో.బౌలర్లలో నవదీప్ తొమ్మిది పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు తీశాడు.

కేఎస్ఆర్ఎం మైదానంలో జరుగుతున్న మ్యాచ్‌లో శ్రీకాకుళం, నెల్లూరు జట్లు తలపడుతున్నాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ ప్రారంభించిన నెల్లూరు జట్టు 231/9 పరుగుల (64.1 ఓవర్లు) భారీ స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. బ్యాట్స్‌మెన్ రేవంత్‌రెడ్డి (80, 105 బంతుల్లో, 10 ఫోర్లు), తరుణ్‌రాజ్ (84, 131 బంతుల్లో, 14 ఫోర్లు) ఇద్దరు విజృంభించి అర్ధ సెంచరీలు సాధించడంతో నెల్లూరు జట్టుకు భారీ స్కోరు సాధ్యమైంది. శ్రీకాకుళం జట్టు బౌలర్లలో సాగర్ 34 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు, గణేష్ 43 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన శ్రీకాకుళం జట్టు మొదటిరోజు ఆట ముగిసే సమయానికి మూడు వికెట్ల నష్టానికి 118 (38 ఓవర్లు) పరుగులు చేసింది. బ్యాటింగ్‌లో మనోహర్ అర్ధ సెంచరీతో (58, 90 బంతుల్లో, 11 ఫోర్లు) జట్టును ఆదుకోగా ఆర్యన్ ఆరు ఫోర్లతో 25 పరుగులు చేశాడు. నెల్లూరు జట్టు బలింగ్‌లో తరుణ్‌రాజ్ 30 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీశాడు.

# కచ్చితంగా న్యాయం చేస్తాం

## రైతులకు మంత్రి దేవినేని హామీ



చాట్రాయి : చింతలపూడి ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోయే రైతులకు ఖచ్చితమైన న్యాయం చేస్తామని, సర్వే పనులను అడ్డుకోవద్దని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు హామీ ఇచ్చారు. చాట్రాయి మండలంలో అయిదు గ్రామాలకు చెందిన రైతులు తెదేపా నియోజకవర్గ నేత ముద్దరబోయిన వెంకటేశ్వరారవు, తెదేపా రాష్ట్ర నాయకుడు అట్లూరి రమేష్ ఆధ్వర్యంలో విజయవాడలో మంత్రి దేవినేనిని కలిశారు. రైతు బృందంతో ఆయన మాట్లాడుతూ.. చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని అమలు చేయడంలో భూములు త్యాగం చేస్తున్న రైతులకు అభినందనలు తెలిపారు. సర్వే చేస్తేనే ఎంత భూమి, ఏ రైతు నుంచి తీసుకోవాలనే విషయం తెలుస్తుందన్నారు. పరిహారం విషయంలో రైతుల సమక్షంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతంతో మట్లాడారు. రైతులతో మాట్లాడి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ప.గో.జిల్లా కలెక్టర్‌తోనూ మాట్లాడి చర్చించాలని హితవుపలికారు. దీనికి సంబంధించిన దస్త్రాన్ని సిద్ధం చేస్తే తాను ముఖ్యమంత్రితో మాట్లాడి ఆమోదించేలా చేస్తానని హామీ ఇచ్చారు. పరిహారం విషయంలో అండగా నిలుస్తానని, న్యాయం చేస్తామని, అధైర్య పడవద్దని పేర్కొన్నారు. పథకం ప్రయోజనాలు వివరించారు. రైతుల్లో నెలకున్న భయాందోళనలను అట్లూరి రమేష్ మంత్రికి వివరించారు.

భూములు ఇచ్చే రైతులకు రావాల్సిన పరిహారం అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకు వెళతానని జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం పేర్కొన్నారు. మంత్రి ఉమాను కలిసిన అనంతరం రైతుల బృందం కలెక్టర్‌ను సంప్రదించారు. ఇటీవల అధిక ధరకు భూములు రిజిస్ట్రేషన్ చేసిన పత్రాలను విశ్రాంత పోలీస్ అధికారి శేషగిరిరావు కలెక్టర్‌కు అందించారు. ధరలను పరిశీలించాలని కోరారు. కలెక్టర్ స్పందించి.. అన్ని అంశాలు పరిశీలిస్తామని, సాధ్యమైనంత వరకు రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. తుది నిర్ణయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళతానని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగు రైతు కమిటీ జిల్లా మాజీ అధ్యక్షుడు చలసాని ఆంజనేయులు, తెదేపా మండల అధ్యక్షుడు బొట్టు రామచంద్రరావు, జడ్పీటీసీ సభ్యుడు దేశిరెడ్డి రాఘవరెడ్డి, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు మరిడి వెంకటేశ్వరరావు, తెదేపా నాయకులు బొట్టు విజయచౌదరి, మంచిన పూర్ణచంద్రరావు, చీకటి చెన్నారావు, వై.నున్నాజీరావు, తెలుగు యువత జిల్లా కార్యదర్శి మందలపు జగదీష్, సర్పంచి ఘంటశాల మన్మథరావు, మాజీ సర్పంచి యంత్రపాటి అర్జున, రైతులు పాల్గొన్నారు.

